# 6th India-EU Cyber Dialogue

December 17, 2020

## భారత్-ఈయూ 6వ విడత సైబర్ చర్చలు

డిసెంబర్ 17, 2020

భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) 6వ విడత సైబర్ చర్చలు, భారత్ నిర్వహణలో 14 డిసెంబర్ 2020న వర్చువల్ పద్ధతిలో జరిగాయి. భారత్ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ)లోని సైబర్ డిప్లామసీ విభాగం జాయింట్ సెక్రటరీ డా. ఎస్. జానకిరామన్ నేతృత్వం వహించగా, ఈయూ ప్రతినిధి బృందానికి ఈఈఏఎస్ సెక్యూరిటీ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ Ms. జోనెక్ బాల్ఫూర్ట్ సారథ్యం వహించారు.

సమకాలీన అంశాలు సహా సైబర్ స్పేస్; జీజీఈ, ఓఈడబ్ల్యూజీలోని ఐక్య రాజ్యసమితి (యూఎన్) వేదికల్లో సైబర్ స్పేస్ విషయంలో స్థిరత్వంపై బహుళపక్ష మరియు ప్రాంతీయ సహకారం, లేదా ఓఎస్సీఈ మరియు ఏఆర్ఎఫ్‌లలో తగిన చర్చలతో పాటు ప్రాంతీయ విధానాలు; ఈయూ సైబర్ డిప్లామసీ టూల్‌బాక్స్; సైబర్ క్రైమ్ విషయంలో సహకారం మరియు దీన్ని ఎదుర్కోవడంలో సామర్థ్యాలను పెంపొందించుకోవడం; సమకాలీన అంశాలు మరియు సైబర్ పాలసీలపై సమాచార మార్పిడి; ఇంటర్నెట్ గవర్నెన్స్; కొత్తగా ఆవిర్భవిస్తున్న సైబర్ సంబంధ సాంకేతికతలు తదితర విభిన్న రంగాల్లో సహకారం గురించి ఇరు పక్షాలు చర్చించాయి.

బహిరంగ, స్వేచ్ఛాయుత, భద్రమైన, స్థిరమైన, శాంతియుతమైన మరియు అందరికీ అందుబాటులో ఉండే సైబర్ స్పేస్, ఆర్థిక వృద్ధి మరియు నవకల్పన (ఇన్నోవేషన్)ను పెంపొందించే విషయంలో తమ నిబద్ధతను ఇరు పక్షాలు పునరుద్ఘాటించాయి.

తదుపరి భారత్-ఈయూ సైబర్ చర్చలను బ్రసెల్స్‌లో నిర్వహించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 17, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.